విషయము నెం.120 :

విషయము :- విశాఖ నగరాభివృద్ధి సంస్థ ఉద్యోగులకు మెడికల్ రియింబర్స్‌మెంటుకు బదులు అలవెన్సు చెల్లింపు గూర్చి ప్రతిపాదనలు సమర్పించడమైనది.

:: - ::

ఎజెండా నోటు :

విశాఖ నగరాభివృద్ధి సంస్థ తీర్మానము నెం.528, తే/22-12-1988దీ ద్వారా హైదరాబాదు నగరాభివృద్ధి సంస్థ ఉద్యోగులకు వలె విశాఖ నగరాభివృద్ధి సంస్థ ఉద్యోగులకు మెడికల్ రియింబర్స్‌మెంటు రెగ్యులేషనులు ఏర్పరచుచూ తీర్మానము ఆమోదించడమైనది. ఈ రెగ్యులేషన్సు ప్రకారము ప్రతి ఉద్యోగిగి వారు ఖర్చు చేసే మొత్తములో వారి గరిష్ఠ బేసిక్ వేతనమునకు మించకుండా మరియు ఆథరైజ్డ్ మెడికల్ ఎటెండెంటుచే సర్టిఫికేట్ పొంది రశీదులు సమర్పించినచో ఆ మొత్తమును తిరిగి వారికి చెల్లింపు చేయుటకు నిర్ణయించడమైనది. ఈ మొత్తము ఒక ఆర్థిక సంవత్సరములో చెల్లించెదరు.

అయితే విశాఖ నగరాభివృద్ధి సంస్థ ఉద్యోగుల యూనియన్ వారు తమ లేఖ నెం. తే/28-08-1989దీ ద్వారా కొన్ని డిమాండులను నెరవేర్చవలసినదిగా కోరుచూ ఈ మెడికల్ రియింబర్స్‌మెంటు అనునది కష్టముతో కూడుకొనుదియు మరియు ప్రాపర్ ఫారములో బిల్లులు సమర్పించుట నాలవ తరగతి ఉద్యోగులకు కష్టతరము అగుట వలన పూర్వము ఉద్యోగులకు మెడికల్ అలవెన్సును వివిధ రేట్లలో యిచ్చే మాదిరిగా యిప్పుడూ పెంచుతూ యివ్వవలసినదిగా కోరుట జరిగినది.

పై డిమాండు సమంజసముగా యుండుట వలన ఈ క్రింది ప్రతిపాదనలు సమర్పించడమైనది.

"పే స్కేలు యున్న ఉద్యోగస్తుడు తమ నెలవారి బేసిక్ పే నకు సమానముగు మెడికల్ అలవెన్సుకు అర్హుడు. ఈ అలవెన్సు 4 క్వార్టర్లీ ఇన్‌స్టాల్‌మెంటుల ద్వారా ఒక ఆర్థిక సంవత్సరములో చెల్లించబడును. ప్రతి క్వార్టర్లీ తుది జీతపు బిల్లుతో పాటు ఈ మెడికల్ అలవెన్సును చెల్లించబడును."

ఈ మార్పుబడిన రూలు 1989-90 ఆర్థిక సంవత్సరము నుండి అమలు జరుపబడును.

కావున పై ప్రతిపాదనలు విశాఖ నగరాభివృద్ధి సంస్థ సమావేశము ఆమోదము కొరకు సమర్పించడమైనది.

120 Approved. [signature] 31/8/89.